# సుఖాంతమా?

–బి.జి.యస్. రావు

అమ్మా, నొప్పి; అయ్యో మంట, భరించలేకపోతున్నాను రావు గారు హృదయ విదారకంగా ఏడుస్తూ, బాధ పడిపోతున్నారు. గట్టిగా అరుస్తున్నారు.

కారిడర్ లోంచి వెళ్తున్న డాక్టర్ వెంకట్ గబగబా కృష్ణారావుగారి దగ్గరకు పరుగు తీశాడు. వెంటనే సిస్టర్ చేత "బెరాల్గాన్ ఇంజక్షన్" ఇప్పించాడు. నెమ్మదిగా రావుగారికి కొంచెం "రిలీఫ్" వచ్చింది.

డాక్టర్ వెంకట్ ఆ హాస్పిటల్‌కి క్లినికల్ వర్క్ కోసం నెలరోజుల నుంచి వస్తున్నాడు. ప్రతీ రోజూ రావుగరున్న వార్డు "విజిట్" చేస్తూ ఉంటాడు. రావు గారు ఈ దఫా హాస్పిటల్లో చేరి ఇంచుమించు 2 నెలలైంది. ఆయన తెలుసు నాకు, ప్రతీ చిన్న విషయం గురించి ఎంతో ఆలోచిస్తూ ఉంటావు. చాలా బాధ పడుతూ ఉంటావు."

ఇంక డాక్టర్ వెంకట్‌ని హాస్పిటల్లో తను చూసిందంతా పూసగుచ్చినట్లు చెల్లెమ్మకి చెప్పక తప్పలేదు.

ఇంతట్లోకి వాకిట్లో కారు ఆగిన శబ్దమైంది. కారులోంచి డాక్టర్ పఠానియాగారు దిగారు. ఆయన ఆ ఊళ్లో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్. అంతే కాకుండా, ఆ ఊరో ఉన్న అన్ని హాస్పిటల్స్‌కి ఆయన "డీన్", ఎంతో మంచి డాక్టరని ఆయనకు ఆ ఊరోనే కాకుండా, మొతం దేశమంతటా పేరు. వెంకట్ కుటుంబానికి డాక్టర్ పఠానియా ఎంతో ఆప్తులు. మిగిలిన

**ఇరవై సంవత్సరాల క్రిందట నేను అమృత్‌సర్‌లో జూనియర్ డాక్టరుగా ఉండేవాడిని. ఇక్బాల్ సింగ్ ఆ రోగి పేరు. నాకింకా జ్ఞాపకం. ఇంచుమించు తొంభై ఏళ్ళాయనకి. నా హాస్పిటల్లో మూడు నెలలున్నాడు. మృత్యుదేవతతో అతను హోరాహోరీ భయంకరమైన యుద్ధం చేశాడు.**

ఉంటున్నదీ ప్రతీ హాస్పిటల్లో ఉండే స్పెషల్ వార్డు లాంటిది కాదు. అది ఎన్నో ప్రత్యేకమయిన సదుపాయాలు ఉన్న "ఎయిర్ కండిషన్డ్ స్పెషల్ వార్డు." రోజుకి వంద రూపాయలు రూమ్‌రెంట్ కే "ఛార్జ్" చేస్తారు. ఇదీ కాకుండా డాక్టర్స్ వచ్చి చూసినందుకు, సలహాలకీ, సంప్రదింపులకీ. మందులకు, మాకులకీ, రావు గారికి ఇంకా ఎంతో ఖర్చు ఇంచుమించు నెలకి నాలుగైదు వేల దాకా ఆయన ఖర్చు చేస్తారేమో।

"ఏమిటన్నయ్యా, అలా డల్‌గా ఉన్నావు" చెల్లెల హిమబిందు ఖంగారుపడుతూ డాక్టర్ వెంకట్‌ని అడిగింది.

"అదేమీలేదమ్మా. మామూలుగానే ఉన్నాను." కాదు, నీ సంగతి నాకు బాగా మెడికల్ కాలేజీ స్టూడెంట్స్‌కీ, డాక్టర్స్‌కీ ఆయనంటే సింహస్వప్నం. కానీ వెంకట్ అన్నా, వాళ్ళ కుటుంబమన్నా ఆయనకి ఎంతో అభిమానం. అంకుల్ అంకుల్ అంటూ వాళ్ళింట్లో వాళ్ళందరూ ఆయన్ని ఎంతో ప్రేమగా పిలుస్తారు

అప్పుడే భోజనం చేసిన విశ్వనాధ్ కూడా

డాక్టర్ పఠానియా గారికి "గుడ్ ఈవినింగ్ అంకుల్ అంటు గ్రీట్ చేసి ఆయన దగ్గర కూచున్నాడు.

"హల్లో మైడియర్ బాయ్ హౌ ఆర్ యూ" విశ్వనాధ్‌ని ప్రేమగా పేట్ చేశారు డాక్టర్ పఠానియా.

"అంకుల్, మీకు తెలుసు కదా ఇప్పుడు మా అన్నయ్య వెంకట్‌ని మా క్లినికల్ వర్క్‌కని పోస్ట్ చేశారు. అక్కడ కృష్ణారావు అనే పేషెంట్ ఎంతో బాధతో మెలికలు తిరిగిపోతూంటే మా వాడి హృదయం ద్రవించిపోయింది" హిమబిందు నవ్వుతూ అంది.

"ఓ యుమీన్ కృష్ణారావు, బై దివే ఈజ్ హిరిలేటెడ్ టు యూ? డాక్టర్ పఠానియా ప్రశ్నించారు.

అంకుల్, అదేమీలేదు. మీకు ఈ పాటికి తెలిసే ఉంటుందిగా, మా వెంకట్ మనస్సు ఎంతో సున్నితం ఎవరుబాధపడినా చూడలేడు, తట్టుకోలేడు. అందులో ఈ కృష్ణారావుగారి అబ్బాయి మా అన్నయ్య చిన్ననాటి స్నేహితుడు. అందుకే అనుకుంటా మరి ఆయనంటే మరింత శ్రద్ధ" వెంకట్ సమాధానం చెప్పే లోపుగా అందుకున్నాడు విశ్వనాధ్.

"డాక్టర్ వెంకట్, మీరు ఇక్కడ చెప్తున్న కృష్ణారావుగారి కేసు గురించి నాకు బాగా తెలుసు. ఆయనకి ఇంతకుముందర నాలుగుసార్లు హార్ట్ ఎటాక్ వచ్చింది, లంగ్ కేన్సర్ కూడా ఉంది. చాలా ఎడ్వాన్స్ స్టేజ్‌లో ఉంది ఆయన వ్యవహారం ఇంక ఎక్కువకాలం బ్రతుకడేమో ఆయన" కళ్ళద్దాలు తీసి టేబిల్ మీద పెడ్తూ అన్నారు డాక్టర్ పఠానియా.

"డాక్టర్, ఇల్లాంటి హోప్‌లెస్ కేసెస్‌లో మనం ఆ పేషెంట్‌కి ఈ బాధనుంచి శాశ్వతంగా విముక్తి కల్పించలేమా? నా ఉద్దేశమేమిటంటే వాళ్ళకి "ట్రీట్‌మెంట్" ఆపేస్తే, తొందరగా చచ్చిపోతారుకదా. వాళ్ళకి అప్పుడు హాయిగా ఉంటుందేమో। కొంచెం సందేహిస్తూనే అన్నాడు డాక్టర్ వెంకట్.

"చాలా బావుందన్నయ్యా, ఇంకా నువ్వు పెద్దడాక్టర్ వవుతావు మాకెప్పుడన్నా ఏమన్నా అయితే నీ దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకుందామనుకుంటున్నాం మేమంతా. ఇంకా మేము నీ దగ్గరికి వస్తే, స్వర్గానికే పాస్‌పోర్ట్ ఇచ్చేటట్టున్నావు" నవ్వుతూ అంది అల్కా ఆ గదిలోకి ఎప్పుడొచ్చిందో ఏమోగానీ.

డాక్టర్ పఠానియాగారు ఒక్క నిముషం చాలా "సీరియస్"గా అయ్యారు. తర్వాత చార్‌మీనార్ సిగరెట్టు ఒకటి వెలిగిస్తూ, అల్కాని మందలించారు.

"డోంట్ బిసిల్లీ మై డియర్ గర్ల్, మీ

అన్నలాగే ఆలోచించే వాళ్ళు చాలామంది ఉన్నారు. ఒక్కొక్కప్పుడు నాకుకూడా అనిపిస్తుంది మీ అన్నలాంటి వాళ్ళు చెప్పేదాంట్లో కొంచెం అర్థం ఉందేమో అని.

"ఆదేమిటి అంకుల్, ఆ విధంగా రోగికి "ట్రీట్‌మెంట్" ఆపేస్తే, ఆ మనిషిని చంపినట్లవదా?" హిమబిందు అల్కా పార్టీలో జాయినయ్యింది.

లాయర్ విశ్వనాధ్ అందుకున్నాడు "మీరెప్పుడూ యుధనేషియా" గురించి విన్నట్లు లేదు.

డాక్టర్ పఠానియా ఒక్క నిముషం విశ్వనాధ్, వెంకట్‌లకేసి మౌనంగాచూసి, మరో చార్‌మీనార్ సిగరెట్టు వెలిగించారు.


"నన్ను చెప్పనివ్వండి ముందర "యుధనేషియా" స్పెల్లింగ్ తెలుసుకోవాలి. ఇ ఫర్ ఇంగ్లాండు, యు ఫర్ ఉగాండా, టి ఫర్ థాయ్‌లేండ్, హెచ్ ఫర్ హాలేండ్ ఎ ఫర్ ఆస్ట్రేలియా, ఎన్ ఫర్ నెధర్‌లేండ్స్ ఎ ఫర్ అమెరికా ఎస్. ఫర్ స్విట్జర్లేండ్, ఐ ఫర్ ఇండియా, ఎ ఫర్ ఆస్ట్రియా"

"ఆదేమిటి, అంకుల్, "యుధనేషియా గురించి చెప్తూ అన్నీ దేశాలపేర్లు చెప్పారు!"

"అవును అల్కా! కావాలనే నేను ఈపదానికి స్పెల్లింగి చెప్తున్నప్పుడు దేశాలపేర్లు తీసుకున్నాను. ఈ నాడు ప్రపంచంలోని అన్ని ఖండాలలో, అన్ని దేశాలలో "యుధనేషియా" గురించి తీవ్రంగా చర్చిస్తున్నారు ఇటు మన ఇండియానుంచి అటు అమెరికా దాకా.

ఎవరైనా రోగి చాలా వృద్ధాప్యంలో ఉండి, చికిత్సకి అందుబాటులో లేని ఎంతో భయంకరమైన వ్యాధితో బాధపడుతున్నాడనుకోండి, డాక్టర్స్ అతని వ్యాధిని నయం చేయలేనప్పుడు, రోగికి భరించటానికి, సహించలేని బాధ కలుగుతున్నప్పుడు, రోగిని ఆ బాధనుంచి తప్పించేందుకు వేరే మార్గం లేకపోతే, అతగాడి జీవితాన్ని నొప్పి కలిగించకుండా అంతం చేస్తే బావుంటుందేమో అనే ఒక ఆలోచన ఉంది దాన్నే ఇంగ్లీషులో "యుధనేషియా" లేకపోతే "మెర్సీ కిల్లింగ్" అనికూడా అంటారు. అయితే ఆ విధంగా చేసే ముందర రోగి అనుమతి తీసుకోవాలి. ఒక వేళ రోగి అపస్మారకస్థితిలో ఉండికాని లేదా మరేమైన కారణంవల్ల అనుమతి ఇచ్చే స్థితిలో లేకపోతే, అతగాడి తరపున దగ్గర బంధువుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. తర్వాత కనీసం ఇద్దరు సీనియర్ డాక్టర్సుకూడా ఒప్పుకోవాలి న్యాయనిపుణులుకూడా రంగంలోకి వస్తారు. ఇంకా ఎన్నో కట్టుదిట్టాలు ఎంతో తతంగం"

"ఎన్ని కట్టుదిట్టాలు ఉన్నా, ఎంత తతంగం ఉన్నా, చివరకు ఆ మనిషిని డాక్టర్స్ చంపినట్టు ఆవదా? అసలు మన దేశంలో ఆత్మహత్యా ప్రయత్నంకూడా శిక్షార్హమైన నేరం ఒక మనిషికి తనని చంపుకునేందుకు



హక్కు లేకపోతే, మరొక మనిషిని చంపే అధికారం డాక్టర్స్‌కి ఎట్లా వస్తుంది? డాక్టర్ కూడా ఒక మామూలు మనిషే కదా! అల్కా తన వాదాన్ని మొదలుపెట్టింది.

చెల్లెలు అల్కాని సపోర్టు చేస్తూ, హిమ బిందు అంది. "డాక్టర్స్ ప్రేక్టీసు చేసేముందు ఏదో ప్రమాణం చేయాలనుకుంటా."

అంతవరకు నిశ్శబ్దంగా ఉన్న డాక్టర్ వెంకట్ అన్నాడు. "నువ్వు చెప్తున్నది నిజమే. హిమా! ఆ ఓత్‌ని "హిప్పోక్రటిక్ ఓత్" అని అంటారు. వైద్య శాస్త్రానికి పితామహుడైన హిప్పోక్రటీస్ గౌరవార్థం ఈ ప్రమాణాన్ని "హిప్పోక్రటిక్ ఓత్" అని వ్యవహరిస్తున్నారు. స్థూలంగా చెప్పాలంటే తనకున్న వైద్య విజ్ఞానాన్ని నిర్మాణాత్మకంగా వాడతాననీ, నిజాయితీతో, చిత్తశుద్ధితో ప్రజలకి సేవ చేస్తానని ప్రతీ డాక్టర్ చేత ప్రమాణం చేయిస్తారు."

"లెట్ నాట్ దట్ హిప్పోక్రటిక్ ఓత్ బికమ్ హిప్పోక్రటిక్ ఓత్- అసలు చిత్తశుద్ధి లేని నీలాంటి డాక్టర్స్ని దేహశుద్ధి చేయాలి." నవ్వుతూ అంది హిమబిందు.

"తర్వాత ఆస్తికోసం నయానో, భయానో రోగిచేత యుథనేషియాకి ఒప్పించి, వాళ్ళ ఆస్తిని బంధువులు కాజేయవచ్చుకదా". ఇది అల్కా ఆర్గ్యుమెంట్.

"పిచ్చి అల్కా, నువ్వొక విషయం మరచిపోతున్నావు. ఇందులో రోగి ఒప్పందమే కాదు, కావలసింది, ఇందాకా పఠానియా అంకుల్ చెప్పినట్టు కనీసం ఇద్దరు సీనియర్ డాక్టర్స్ ఒప్పుకోవాలి తర్వాత నాలాంటి లీగల్ ఎక్స్‌పెర్ట్స్ ఉంటారుకదా. వాళ్ళనికూడా సంప్రదించాలి." చెల్లెలు అల్కా ఆర్గ్యుమెంటుని కొట్టేశాడు లాయర్ విశ్వనాథ్

కానీ, ఎంతమంది డాక్టర్లున్నా, ఎంతమంది లీగల్ ఎక్స్‌పెర్ట్ ఉన్నా, వాళ్ళని కొనచ్చుకదా. డబ్బు ఎర చూపించి, వాళ్ళందరిచేతా ఒప్పించి రోగిని చంపేస్తే?

"ఆ విధంగా డబ్బుకమ్ముడుపోయే డాక్టర్స్ చాలా అరుదమ్మా, అల్కా. డాక్టరన్నవాడు ఎప్పుడూ ప్రాణాల్ని నిలబెట్టాలని చూస్తాడేకనీ, ప్రాణాలు తియ్యాలనుకోడు. తర్వాత యుథనేషియా "అంటే రోగిని చంపడంకాదు. భయంకరమైన, ఎంతో భయంకరమైన బాధ నుంచి రోగికి విముక్తి కల్పించడమన్నమాట".

అవును. డాక్టర్ వెంకట్ అన్నది నిజం. మా డాక్టర్స్ ఎప్పుడూ ప్రాణాలు నిలబెట్టాలనే చూస్తారు. అయితే ఇక్కడ ఒక్క విషయం చెప్పాలి. "ది వరల్డ్ ఆఫ్ బయాలజీ ఈజ్ ఫుల్ ఆఫ్ సర్‌ప్రైజెస్". ఇంక ఈ రోగి బ్రతకడు. అతనికీ వ్యాధి నయం కాదు అని ఎప్పుడూ చెప్పలేము. ఈ విషయం నేను అనుభవంవల్ల తెలుసుకున్నాను" అన్నారు డాక్టర్ పఠానియా.

"చెప్పండి, డాక్టరంకుల్- మీ అనుభవాన్ని మాకందరికీ" హిమా, అల్కాలు ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"ఇది ఈనాటి మాటకాదు. ఇంచుమించు ఇరవై సంవత్సరాల క్రిందట నేను అమృత్‌సర్‌లో జూనియర్ డాక్టరుగా ఉండేవాడిని. ఇక్బాల్‌సింగ్ ఆ రోగిపేరు. నాకింకా జ్ఞాపకం. ఇంచుమించు తొంభై ఏళ్ళాయనకి. నా హాస్పిటల్లో మూడునెలలున్నాడు. మృత్యుదేవతతో భయంకరమైన యుద్ధం చేశాడు. నేను కూడా శాయశక్తులప్రయత్నం చేశాను. అతగాడ్ని రక్షించేందుకు. చివరికి నాకు విసుగొచ్చి చెప్పేశాను వాళ్ళబ్బాయి ధీరేంద్రకి, ఇక లాభం లేదని, తండ్రి ఇక్బాల్‌సింగ్‌ని ఇంటికి తీసికెళ్ళిపొమ్మని. వెళ్ళేటప్పుడు ధీరేంద్రకు మందిచ్చి, అది వాడితే ఇక్బాల్‌సింగ్ మరో రెండు, మూడు రోజులు బ్రతుకుతాడేమో అని హింట్ ఇచ్చాను. సరే,వాళ్ళు ఇక్బాల్‌సింగ్‌ని తీసుకెళ్ళిపోయారు. అంతా నేను మర్చిపోయాను కానీ, మరో మూడు నెలలయ్యాక ధీరేంద్ర మా ఇంటికొచ్చి నన్ను కలుసుకున్నాడు; తన తండ్రి ఇంకా బ్రతికే ఉన్నాడని చెప్పడానికి. నేను వాళ్ళింటికి వెళ్ళి, ఆయన్ని పరీక్షచేసి మరికొన్ని మందులు రాసిచ్చాను. తర్వాత ఇంకో ఏడాదిపాటు ఇక్బాల్‌సింగ్ బ్రతికాడు.

"చాలా ఆశ్చర్యంగా ఉంది. అంకుల్, కానీ మీరు ఇప్పుడు చెప్పినదాన్నిబట్టిచూస్తే నాకనిపిస్తోంది. అసలు యుథనేషియాని "ఎలా" చేయకూడదని. ఎందుకంటే ఈరోజు రోగి ఎంతో ప్రమాదకరమైన వ్యాధినుంచి బాధపడుతూ ఉండవచ్చు. ఆ వ్యాధి చికిత్సాతీతమై వుండవచ్చు ఈనాడు. కానీ వైద్య రంగంలో ప్రతిక్షణం రీసెర్చి జరుగుతోంది కదా. ఈక్షణంలో చికిత్సాతీతమైన వ్యాధి మర్నాడు చికిత్సకి లొంగుతుందేమో!

హిమకూడా అల్కానే సపోర్ట్ చేసింది.




రాను

"ఇంతకీ కొత్త చీర కొనిస్తేనే గాని ఈవేళ సినిమాకు రానంటావు అంతేనా?" అడిగాడు నాగేష్, నాగమణిని.

"రాను...." అంది నాగమణి.

"నీవు మొండిదానివని నాకు తెలుసు అందుకే ఒకటేటిక్కెట్ తీసుకొచ్చాను" చెప్పాడు నాగేష్.

—కె. కృష్ణంనాయుడు (శివరాం)



"అవును, అన్నయ్యా అల్కా చెప్పిందికూడా మనం కొట్టెయ్యడానికి వీలులేదు. అదీకాకుండా యుధనేషియా వల్ల వైద్యరంగంలో డాక్టర్స్ సాధిస్తున్న అభివృద్ధికూడా కుంటుపడుతుందేమో!"

"అదెట్లా?"

"ఎందుకంటావా, విశ్వనాథ్ అన్నయ్యా ఉదాహరణకి బ్లడ్ కాన్సర్ విషయం తీసుకో నాకు తెలిసినంతవరకు ఈవ్యాధికి ట్రీట్‌మెంట్ లేదు. అటువంటప్పుడు బ్లడ్ కాన్సర్ ఉన్న పేషెంటుని మీరు చంపేస్తారనుకోండి. మరి ఇంక ఈ వ్యాధికి చికిత్స రూపొందించే అవకాశ మెక్కడ ఉంటుంది? వైద్య విజ్ఞానం ముందుకు ఎల్లాసాగుతుంది?"

అల్కా మళ్ళీ అందుకుంది. "ఈరోజుల్లో చికిత్సకి అందుబాటులో ఉన్న వ్యాధులెన్నో ఒకప్పుడు చికిత్సకి అతీతంగా ఉండేవి. కాని యుధనేషియా" అన్నది అప్పుడు ఒక ఊహగా కూడా లేనందువల్ల, మెడికల్ సైన్స్‌లో జరిగిన రీసెర్చ్‌వల్ల అటువంటి వ్యాధులని ఇప్పుడు సక్సెస్‌ఫుల్‌గా "ట్రీట్" చెయ్యగలుగుతున్నారు. ఇదే విధంగా రీసెర్చ్ సాగితే, అన్ని వ్యాధులనికూడా మీరు నయం చెయ్యగలరేమో ఆలోచించండి పఠానియా అంకుల్.

ఇంకో చార్మినార్ సిగరెట్టు వెలిగిస్తూ అన్నారు డాక్టర్ పఠానియా. "అవునమ్మా, మీరు చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు. ఆఫ్టరాల్ నెసెసిటీ ఈజ్ ది మదర్ ఆఫ్ ది ఇన్వెన్షన్"

"సరే, డాక్టరంకుల్ ఇంతదాకా యుధనేషియా గురించి మేము ఏదో మాకు తోచింది చెప్పాం. కానీ, సాధారణంగా యుధనేషియా చెయ్యాలంటే రోగి పర్మిషన్ అవసరం కదా! రోగులు ఈ విషయం గురించి ఏమనుకుంటున్నారు మీ అభిప్రాయంలో?" లాయర్ విశ్వనాథ్ అన్న మాటలివి.

పఠానియా ఏదో చెప్పేలోపుగానే డాక్టర్ వెంకట్ మొదలు పెట్టాడు. అన్నయ్యా, సాధారణంగా మనిషి పుట్టుక పుట్టాకా ప్రతివాడూ తోటి మానవుడికీ, సమాజానికి ఏదో విధంగా ఉపకారం చెయ్యాలనే చూస్తాడు. మిగిలిన వాళ్ళకి ఏదో ఒక విధంగా ఉపకారం చెయ్యాలనే ఆరాట పడ్తాడు. కాని తను ఎంతో భయంకరమైన అనారోగ్యంతో వర్ణనాతీతమైన బాధ పడుతున్నప్పుడు, తన మూలంగా తన బంధుమిత్రులకీ, ఇతరులకీ కష్టానష్టాలు కలుగుతున్నప్పుడు కేవలం జీవచ్ఛంలా తన మనుగడ ఇంకా కొన్నాళ్ళు సాగాలని కోరుకోడు. తన జీవిత యాత్ర సమాప్తమై పోవాలనీ. మరణం ద్వారా తిరిగి జీవితాన్ని సంపాదించాలనీ కోరుకుంటాడు"

డాక్టర్ పఠానియా ఏం మాట్లాడలేదు. బహుశా ఆయనకున్న అనేక సుగుణాలలో ఇది ఒకటి, తన కన్న తక్కువ హోదాలో ఉన్నవాళ్ళు కానీ, తన కంటే వయస్సులో చిన్నవాళ్ళు కానీ మాట్లాడుతున్నప్పుడు తనెప్పుడూ వాళ్ళని "ఇంటరప్ట్" చేయడు వాళ్ళు చెప్పేది ఎంతో శ్రద్ధగా వింటాడు. ఆయన ఎంతో మంచి డాక్టరేకాదు ఒక మంచి శ్రోత. ఒక మంచి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కూడా.

పఠానియాగారు ఏమి మాట్లాడకపోయేసరికి లాయర్ విశ్వనాథ్ మళ్ళీ మొదలుపెట్టాడు.

"డాక్టర్ వెంకట్, నీ వాదనని మేము విన్నాం. అందులోని వేదనని గుర్తించాం. కాని, మేము ఇప్పుడు ఒక కధ చెప్తాం, ఒక కధ కాని కధ. ఆ మధ్య ఏదో మేగజైన్‌లో చదివాను ఈ న్యూస్ ఐటమ్, వినండి మీరంతా

ఒక దేశంలో ఓ దుర్మార్గుడుండేవాట్ట. వాడు పరమ దుర్మార్గుడట తన స్వార్థంకోసం ఎన్నో హత్యలుచేశాడు చేయించాడు. చివరికొకరోజు వాడి పాపం పండింది. ఎంతో కష్టపడి పోలీసులు వాణ్ని పట్టుకున్నారు. కోర్టులో వాణ్ని జడ్జీ ముందర నిలబెట్టారు. విచారణంతా పూర్తయ్యాక వాడికి ఉరిశిక్ష విధించారు జడ్జీగారు.

నేరస్థుణ్ని ఉరితీసేందుకు అన్ని సన్నాహాలు చేశారు పోలీసులు. చివరికివాణ్ని ఉరికంబానికి తీసుకెళ్ళాల్సిన రోజురానేవచ్చింది మరి కొన్ని క్షణాల్లో వాడు దేవుడి సన్నిధి చేరుకుంటాడన్నమాట. ఇంతట్లోకే ఎల్లా వచ్చిందో ఏమ్మో కానీ అక్కడికి ఓ పెద్దపాము వచ్చింది. ఆ పాము వాణ్ని కాటెయ్యాలని చూసింది. ఆ దుర్మార్గుడు ఆ పామునుంచి తప్పించుకునేందుకు అట్నించి ఇటూ, ఇట్నించి అటూ పరిగెత్తడం మొదలు పెట్టాడట

అక్కడున్న పోలీసు అధికారులు ఆ నేరస్థుణ్ని ఎంతో కుతుహలంతోటి అడిగారుట. అదేమిటి బాబూ. ఎల్లాగూ నువ్వు కొన్ని క్షణాలలో చచ్చిపోతావు కదా ఆ పామునుంచి రక్షించుకునేందుకు నువ్వెందుకన్ని తంటాలు పడుతున్నావు?"

"అవును, విశ్వం అన్నా నాకు కూడా ఈ




చదువు

ఓసారి ఓ పెద్ద సైరేస్ట్ హోటల్ కెళ్ళాడు. మెనూ కార్డు చూడబోతే, కళ్ళద్దాలు మర్చిపోయిన విషయం గుర్తొచ్చింది.

ఓ సర్వర్‌ని పిలిచాడు. "ఇది కాస్త చదివి వినిపించు" అన్నాడు.

"ప్చ్.... మీకు చదువు రాదా! నాకూ రాదు, వస్తే ఇక్కడెందుకుంటాను!" అన్నాడు సర్వర్.

—ఎ. రజనీ శకుంతల (విశాఖపట్నం)



న్యూస్ ఐటమ్ ఎక్కడో చదివినట్టే జ్ఞాపకం. అప్పుడు బహుశా ఆ నేరస్థుడని ఉంటాడు. ఆ పాము కానీ నన్ను కాటేస్తే, నా జీవితకాలం మరి కొన్ని క్షణాల ముందర పూర్తయ్యిపోతుంది. మరి కొన్ని క్షణాలు బ్రతికినా బ్రతికినట్లే కదా. అవునా ?"

"అవునమ్మా, అల్కా అందుకే కాబోలు బ్రతికుంటే బలుసాకైనా తినవచ్చు అనే సామెత వాడుకలోకి వచ్చింది బ్రతుకుమీద మనిషికున్న మమకారం అల్లాంటిది. జీవితం మానవుడికి దేవుడిచ్చినవరం. ఈ వరం ఒక్కొక్కప్పుడు శాపం అని అనిపించినా, సాధారణంగా ఎవరూకూడా చచ్చిపోవాలని అనుకోరు."

డాక్టర్ పఠానియాగారు ఇంకా మౌనంగానే ఉన్నారు. మరి హిమబిందుకి ఇది ఎందుకో నచ్చలేదేమో, అడిగేసింది.

"డాక్టరంకుల్, మీరు మీ ఫైనల్ ఒపీనియన్ ఇంకా చెప్పలేదు యుధనేషియా గురించి. మీ అభిప్రాయంలో దీన్ని అనుమతించాలంటారా ?"

డాక్టర్ పఠానియా గట్టిగా నిట్టూర్చి అక్కడే ఉన్న మంచినీళ్ళు తాగారు

"ఇప్పుడు మీ అందరి ఆర్గ్యుమెంట్స్ విన్నా. నిజం చెప్పాలంటే "యుథనేషియా" గురించి అనుకూలంగా, ప్రతికూలంగా కూడా ఎన్నో విషయాలు చెప్పొచ్చు. ఒక్కొక్కప్పుడు, ముఖ్యంగా నేను మీ అన్నలాగే జూనియర్ డాక్టరుగా ఉన్నప్పుడు నాకు అనిపించేది మెర్సీ. కిల్లింగ్‌ని కొన్ని అసాధారణ పరిస్థితులలో "ఎలో" చెయ్యవచ్చుని. కానీ, వైద్య రంగంలో ఇంత అనుభవం సంపాదించాకా నా అభిప్రాయం మారింది. చివరిక్షణందాకా పేషెంట్ తన మనుగడకోసం పోరాడాలి. ఈ పోరాటంలో డాక్టర్స్ పేషెంట్‌కి ఉత్సాహ, ప్రోత్సాహమివ్వాలి. పూర్తిగా రోగికి చేయూతనివ్వాలి అప్పుడే డాక్టరన్నవాడు తన ధర్మాన్ని నెరవేర్చినట్టు లెక్క"

హిమబిందు, అల్క, విశ్వనాధ్-అందరికి డాక్టర్ పఠానియా మాటలు ఎంతో నచ్చాయి

"అంకుల్, నేను యుధనేషియా గురించి విని ఇంచుమించు పదిహేను సంవత్సరాలైంది. నేనప్పుడు విశాఖపట్నంలో బి. ఎస్ సి. చదువుతూ ఉండేవాడిని. ఒక ఇంగ్లీషు పేపర్‌లో యుధనేషియా గురించి ఆర్టికల్ చదివాను నా కింకా బాగా జ్ఞాపకముంది ఆ ఆర్టికల్ గురించి. అందులో వాడంటాడు, డాక్టరంకుల్ ఇంచుమించు ప్రతీ డాక్టరుకూడా ఏదో ఒకసారి యుధనేషియా ద్వారా భయంకరమైన వ్యాధుల వల్ల వర్ణించడానికి వీలులేని బాధతో, క్షణమొకయుగంలా జీవితం గడుపుతున్న రోగులకి ఈ ఇలనుంచి శాశ్వత విముక్తి కల్పించే ఉంటారు. ఎటొచ్చీ ఆ పని చేసినట్టు వాళ్ళొప్పుకోరట. మరి మీరేమంటారు ?

విశ్వనాధ్ ప్రశ్న డాక్టర్ పఠానియాకి కొంత ఇబ్బందిని కలిగించినట్టుంది. అయినా తమాయించుకుని అన్నారు. "మై డియర్ బాయ్ నేను మట్టుకు ఇంతదాకా ఎవరిమీద "మెర్సీ-కిల్లింగ్" ఎప్లయి చేయలేదు. ఇక ముందర చేస్తానని కూడా అనుకోవడంలేదు. కానీ, మెర్సీ-కిల్లింగ్‌వల్ల కథ సుఖాంతమవుతుందా, లేదా ఈ విషయం గురించి జనవాహిని ఆలోచించి, ఏకాభిప్రాయానికి రావడానికి ప్రయత్నించాలి.

అమ్మ బాబోయ్, అప్పుడే రాత్రి ఎనిమిదిన్నర అయిపోయింది. ఇంటికి ఇంక వెళ్ళక పోతే, మా ఆవిడ నా కన్నం పెట్టదు. మరి నేను వస్తా" నవ్వుతూ లేచారు డాక్టరు పఠానియా.

* * *

మర్నాడుదయం డాక్టర్ వెంకట్ మళ్ళీ హాస్పిటల్‌కి డ్యూటీమీద వెళ్ళాడు. ఎందుకో అతని కాళ్ళు కృష్ణారావుగారి వార్డుకేసి తీసుకెళ్ళాయి. వార్డులో రావుగారులేరు. సిస్టర్నడిగితే తెలిసింది ఆ క్రిందటిరోజురాత్రే రావుగారు ఈ లోకాన్ని శాశ్వతంగా విడిచిపెట్టి వెళ్ళిపోయారని.

గట్టిగా ఒక్క నిట్టూర్పువిడిచి, భారంగా అడుగులువేస్తూ, ఆపరేషన్ థియేటర్‌కివెళ్ళి డ్యూటీలో జాయినయ్యాడు డాక్టర్ వెంకట్

*



## ధర్మం

"బాబూ.... గుడ్డివాడ్ని ధర్మం చేయండి...." అడిగాడు ముష్టివాడు రంగయ్యని.

"నువ్వు నిజంగా గుడ్డివాడివని రుజువేమిటి ?" అడిగాడు రంగయ్య.

"మీకా గుడి ప్రక్కనున్న కొబ్బరి చెట్టు కనిపిస్తోందా?" అన్నాడు ముష్టివాడు.

"కనిపిస్తోంది" అన్నాడు రంగయ్య.

"నాకు కనిపించడం లేదు" అన్నాడు ముష్టివాడు

—కె. కృష్ణంనాయుడు (శివరాం)

